RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్బ్ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి182 పేజీలు 04బుధవారం17డిసెంబర్2025



## సీబీఐతో విచారణ జరిపించాలి

మన సాక్షి గొంతుక డెస్క్ విజయవాడలోని భవానీపురం లో అక్రమంగా కూల్చివేసిన ఇళ్లపై సీబీఐ విచారణ జరిపించాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.పేదల ఇళ్లకు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి ఉందని, బ్యాంకులు సైతం ఇళ్ల నిర్మాణానికి నిధులు ఇచ్చారని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి నాయకుల అన్యాయాలు కొనసాగుతున్నాయని,లిటికేషన్ ఉన్న భూములను అధికార పార్టీ నేతలే కబ్జా చేయిస్తున్నారని మండి పడ్డారు. ఫేక్ సొసైటీలు, భూకబ్జాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

## రైతులకు యూరియా యాప్..

మన సాక్షి గొంతుక డెస్క్ యూరియా కొనుగోళ్ల కోసం త్వరలోనే ఒక ప్రత్యేక మొబైల్ యాప్‌ను తీసుకురానున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. యూరియా అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు, పరిశ్రమలకు తరలిపోకుండా నేరుగా రైతులకే అందేలా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు.పత్తి అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన 'కపాస్ కిసాన్' యాప్ వంద శాతం విజయవంతమైందని, అదే స్ఫూర్తితో యూరియా యాప్‌ను రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ యాప్‌పై రైతు వేదికల ద్వారా రైతుల అభిప్రాయాలు సేకరించామని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని అన్నారు.

## బిల్లును వ్యతిరేకించిన ప్రియాంక గాంధీ

మన సాక్షి గొంతుక డెస్క్ ఉపాధి హామీ చట్టం రద్దు, మహాత్మా గాంధీ పేరు తొలగింపు పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. మరింత పరిశీలన కోసం ఈ బిల్లును పార్లమెంటరీ ప్యానెల్‌కు పంపాలని డిమాండ్ చేశారు. మహాత్ముడి ఫొటోలను ప్రతిపక్ష సభ్యులు సభలో ప్రదర్శించారు. జాతిపిత పేరు తొలగింపును వ్యతిరేకిస్తూ నిరసనలకు దిగారు. గట్టిగా నినాదాలు చేశారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం చెలరేగింది.జాతిపిత పేరు మార్చడం పట్ల ప్రభుత్వానికి ఎందుకు అంత ఆసక్తి చూపుతోందని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. తమ ప్రభుత్వ హయాంలో చట్టం ఏకగ్రీవంగా పార్లమెంట్ లో ఆమోదం పొందిందని గుర్తు చేశారు. ఉపాధిని 100 రోజుల నుండి 125 రోజులకు పెంచుతున్నామన్న ప్రభుత్వం వాదనలను ప్రియాంక గాంధీ ప్రశ్నించారు.



## మీరు ఒంటరి వారు కాదు

### తల్లిదండ్రులను రోడ్డున వదిలేస్తే కఠిన చర్యలు

మన సాక్షి గొంతుక డెస్క్ వృద్ధుల పట్ల నిర్లక్ష్యం వహించినా, హింసించినా ఉపేక్షించేది లేదు. కన్నవారిని రోడ్డున వదిలేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు. దిక్కుతోచని స్థితిలో, తమ గోడు ఎవరూ వినడంలేదని కుమిలిపోతున్న ప్రతి వృద్ధుడికి, ప్రతి తల్లికి పోలీసుశాఖ అండగా ఉంటుంది. మీరు ఒంటరి వారు కాదు. మీ ఆత్మగౌరవం, భద్రత, శ్రేయస్సు మాకు అత్యంత ముఖ్యం. బాధితులు నిర్భయంగా నేరుగా సంప్రదించవచ్చు అని ట్వీట్ చేశారు సీపీ సజ్జనార్.






## సింగరేణి సీఎండీగా ఐఏఎస్ కృష్ణ భాస్కర్ నియామకం

మన సాక్షి గొంతుక డెస్క్ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను నియమించారు. ప్రస్తుతం టీజీ జెన్‌కో సీఎండీగా పనిచేస్తూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగుతున్న 2012 ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్ ను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సింగరేణి ఇన్‌చార్జి చైర్మన్‌గా కొనసాగించనున్నారు



## త్వరలోడిజిటల్ హెల్త్ రికార్డులు.

మన సాక్షి గొంతుక డెస్క్ వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా డబ్ల్యూహెచ్ఓ లాంటి సంస్థలు నిర్దేశించిన అంశాలను అమలు చేస్తున్నాం. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నాం'అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 'గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం,చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశాం. రియల్ టైమ్ లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ప్రాజెక్టు పని చేస్తుంది. వివిధ అంశాల్లో ప్రజలకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుంది.త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తాం'అని సీఎం చంద్రబాబు నాయు చెప్పారు.



## ఐడీపీఎల్ భూముల విచారణ జాగృతి విజయమే

మన సాక్షి గొంతుక డెస్క్ ముమ్మాటికీ తెలంగాణ జాగృతి విజయమే అని ఆమె తేల్చిచెప్పారు. జాగృతి 'జనంబాట' కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ జిల్లాలో పర్యటించినప్పుడు ఐడీపీఎల్ ఇతర ప్రభుత్వ భూముల ఆక్రమణల విషయాన్ని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని ఆమె తెలిపారు. ఈ విషయాలనే తాను మీడియా ముఖంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని, ప్రభుత్వం స్పందించి విజిలెన్స్, రెవెన్యూ అధికారులతో కలిపి విచారణకు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నానని కవిత అన్నారు.

## పొల్యూషన్ సర్టిఫికెట్ ఉంటేనే ఇంధనం..



మన సాక్షి గొంతుక డెస్క్ ప్రమాదకర స్థాయిలో గాలి కాలుష్యం పెరగడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చెల్లుబాటు అయ్యే కాలుష్య నియంత్రణ సర్టిఫికేట్ లేకుండా పెట్రోల్ పంపుల వద్ద వాహనాలకు ఇంధనం లభించదని ఢిల్లీ ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న.నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎం సీ కోటి రెడ్డి



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంనాగార్జున సాగర్ నియోజకవర్గంనందికొండ మున్సిపాలిటీకమ్మ సేవా సంఘం భవనం.హిల్ కాలనీ నందు నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ఆదాసు నాగరాణి విక్రమ్ కుమార్తె,అలేఖ్య, కుమారుడు, మహర్షి గార్ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని, చిన్నారులను ఆశీర్వదించిన.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డిఎమ్మెల్సీ తో పాటుతిరుమలగిరి సాగర్ మండల మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,బీవీ రమణ రాజు,మాజీ కౌన్సిలర్లు రమేష్ జి,మోహన్ నాయక్, రాజవరం మాజీ సర్పంచ్ పోలేపల్లి అంజనేయులు, రాజవరం గ్రామ నూతన వార్డు మెంబర్ గడ్డమీది నాగార్జున, నందికొండ మున్సిపాలిటీ నాయకులు,గౌస్,జిలాని, మక్సూద్,చంద్రమౌళి నాయక్,శివకుమార్, ఇసుక మల్లి,పోలేపల్లి మహేష్, పోలేపల్లి లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## కారు జోరుతో గులాబీ శ్రేణుల్లో నయా జోష్ నింపిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలం నల్లగొండ జిల్లా: నాగార్జునసాగర్ నియోజకవర్గంతిరుమలగిరి(సాగర్) మండలం,రాజవరం గ్రామంలోబిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ మరియు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు భారీ మెజార్టీతో గెలుపొందిన శుభసందర్భంగావారికి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్ననల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి స్థానిక సర్పంచ్ ఎన్నికలలో భాగంగా రాజవరం గ్రామపంచాయతీ పరిధి ఎన్నికలలో భారీ మెజార్టీతో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థిఉల్లకొండ వెంకటయ్య ని మరియు ఉపసర్పంచ్ చౌడబోయిన పుష్పలత శ్రీనివాస్ ని మరియు నూతన వార్డు సభ్యులు, చిట్యాల సైదయ్య, గడ్డమీది మహేశ్వరి నాగార్జున, సైదయ్య,శివప్రసాద్ గార్లను, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్సీ మాట్లాడుతూరాజవరం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో బి.ఆర్.యస్ పార్టీనీ అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులను అభినందించారు.

## 760 ఓట్ల భారీ మెజార్టీతో కొండకల్ గ్రామ సర్పంచ్ గా ఎరుకలి శేఖర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండల కొండకల్ గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎరుకలి శేఖర్.. కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులను ఓడించి 760 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తన విజయానికి సహకరించి సర్పంచిగా భారీ మెజార్టీతో గెలిపించినందుకు మాజీ ఎంపీటీసీ బద్దం జ్యోతి సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను ప్రజలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న పెండింగ్ పనులను సీనియర్ నాయకులతో చర్చించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.



## 280 ఓట్ల భారీ మెజార్టీతో మహాలింగాపురం సర్పంచ్ గా మాచన్నగారి రాఘవేందర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):280 ఓట్ల భారీ మెజార్టీతో మహాలింగాపురం సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాచన్నగారి రాఘవేందర్ రెడ్డి ముగ్గురిని ఓడించి విజయం సాధించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్న ప్రజలందరికీ జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతోనే సర్పంచ్ గా గెలిచానని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాన్ని గుండెల్లో పెట్టుకొని పరిపాలిస్తానని పేర్కొన్నారు. తన విజయానికి కృషి చేసిన మాజీ ఎంపీటీసీ భవాని యాదగిరి, మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను సీనియర్ నాయకుల, గ్రామస్తుల సమక్షంలో పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు.



## చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కలనాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం శ్రీరాంపల్లి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి బైరెడ్డి పార్వతమ్మ చిన్నదినం కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న తదనంతరం వారి కుమారులు మల్లిఖార్జున రెడ్డి మరియు బైరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ను పరామర్శించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,మదారి గూడెం సర్పంచ్ రిక్కల సుధాకర్ రెడ్డి,శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి పంగవానికుంట ఉప సర్పంచ్ వంగాల భాస్కర్ రెడ్డి, వార్డు మెంబర్ రమేష్ చారి,నెల్లికల్ మాజీ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి,బైరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,ఆదిరెడ్డి,నిమ్మల శ్రీకాంత్ రెడ్డి,షేక్ ముస్తాఫ,గజ్జల నాగార్జున రెడ్డి, అనుముల కోటేష్,షేక్ అబ్దుల్ కరీం,పాతనబోయిన కోటేష్ మరియు శ్రీరాంపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కి బొగ్గు గనులను కేటాయించకుంటే ఆందోళనలు చేపడతాం.



గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుకగోదావరిఖని.సింగరేణి పరిరక్షణ కోసం అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు మరియు కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు కలిసి రావాలి.యువ కార్మికులు తమ భవిష్యత్ కోసం ఉద్యమాల్లో పాల్గొనాలి.ప్రైవేటు వారికి బొగ్గు బ్లాక్ టెండర్ వచ్చినా అడ్డుకుంటాం.సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.సింగరేణి లో యాజమాన్యం గుర్తించిన బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు సంస్థలకు ఇస్తే బొగ్గు తవ్వకాల ను అడ్డుకుంటామని, సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో అన్ని కార్మిక సంఘాల ను, రాజకీయ పార్టీలను, కోల్ బెల్ట్ శాసనసభ్యుల తో కలిసి పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ఆదాని గ్రూప్, ఏ.ఎం.ఆర్, మెగా క్రిష్ణా రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం కు చెందిన జెన్ కో సంస్థ లు టెండర్ లో పాల్గొనేందుకు టెండర్ ఫారాలు కొనుగోలు చేశారని ఆయన ఆరోపించారు. సింగరేణి బొగ్గు బ్లాక్స్ ప్రైవేటు కు వెళితే సింగరేణి మనుగడ కుంటుపడుతుందని, కార్మికులు, అధికారులు భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి కి చెందిన బొగ్గు గనులు దక్కాలంటే కోల్ బెల్ట్ ఎమ్మెల్యే లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి చేయాలని ఆయన కోరారు, అదేవిధంగా సింగరేణి లో ఉన్న అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలు, యూనియన్ లు చేసిన పోరాటాల ను స్ఫూర్తి తో సింగరేణి లో ఉద్యమాలు %శీ%చేయడం వల్ల సింగరేణి మనుగడ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, ఏఐటియుసి ఆర్జీ త్రీ బ్రాంచి కార్యదర్శి మందల రాంచంద్రారెడ్డి, నాయకులు సిర్ర మల్లికార్జున్, దాసరి శ్రీనివాస్, ఇజ్జగిరి రాజు, దాసరి అనిల్, ఆజీం పాషా, ఆకుల సురేష్, కీర్తి శేఖర్, దేవేందర్ రెడ్డి, బొల్లి శ్రీనివాస్, దోరగండ్ల మల్లయ్య, ఎర్రగొల్ల చేరాలు ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేకువజామునే ప్రజలను కలిసిన శాసనసభ్యులు ..



గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖని పట్టణం లోని పలు డివిజన్లలో మంగళవారం తెల్లవారుజామునే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పర్యటించారు. బైక్ పై వెళ్లి ప్రజలను కలిసి భవిష్యత్తుపై భరోసా కల్పించారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించిన ప్రజా పాలన నేపథ్యంలో ఇంటింటికి, గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ప్రజల వద్దకు వెళ్లి వారు చెప్పే సమస్యలను సవినయంగా ఉంటూ పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలోని సిక్కుల వాడా, లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ పరిసర ప్రాంతాలలో బైక్ పై తిరుగుతూ ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ... మీ కుటుంబంలో ఒకడిగా ఉండే తనకు ఎప్పటికప్పుడు సమస్యలు వివరించాలని సూచించారు. అనంతరం వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని పేర్కొన్నారు. ప్రధానంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఇల్లు లేని వారికి ఇంటి సదుపాయాన్ని కల్పించడంతోపాటు ఆయా ప్రాంతాలలో డ్రైనేజీ, రోడ్లు, స్ట్రీట్ లైట్స్, మంచినీటికి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. అభివృద్ధి దిశగా వెళ్లే తనకు అడ్డంకులు ఎన్ని ఎదురైనా ఎదుర్కొని ప్రజా శ్రేయస్సు ధ్యేయమని పేర్కొన్నారు. డివిజన్ స్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తున్నామన్నారు. అయితే ఇందుకోసం కోట్లాది రూపాయల నిధులను కూడా సమీకరించామని అన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ లీడర్ కాలువ లింగస్వామి యుగంధర్ ముస్తఫా.కార్యకర్తలు, అనుచరులు ఉన్నారు.

## అస్తమించిన ఎర్ర సూరీడు లక్ష్మయ్య...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 16 హైదరాబాద్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకుడు లక్ష్మయ్య ఎర్ర సూర్యుడు లాంటి వాడని, బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు.. మంగళవారంనాడు సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం ముకుందాపురం గ్రామంలో ఆయన పారదేవ దేహాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... మూరగుండ్ల లక్ష్మయ్య ఎర్రజెండా భుజాన వేసుకొని తన యుక్త వయసు నుంచి చివరి శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం మే అజెండగా జీవించారని, ముఖ్యంగా ఈ ప్రాంత దొరల భూముల పంపిణీ కోసం ప్రస్తుతం కబ్జాలో ఉన్న చిన్నకారు సన్నకారు రైతాంగానికి ప్రభుత్వ పట్టాలు ఇప్పించేందుకు అనేక భూ పోరాటంలో నిర్వహించిన ఘన చరిత్ర లక్ష్మయ్య ది అని ఆయన గుర్తు చేశారు.తుంగతుర్తి జడ్పిటిసిగా సిపిఐ జిల్లా నాయకుడిగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం ప్రజా జీవితంలో గడిపాడని గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీలకు పని దినాలు పెరగాలని శ్రమకు తగ్గ వేతనం లభించాలని నిరంతరం ఉద్యమాలు దారిలో నడిచాడని ఈ ప్రాంతంలో బీసీ హక్కుల సాధన కొరకు నియోజకవర్గ స్థాయిలో అనేక ఉద్యమాలు నిర్వహించి గ్రామ గ్రామాన సంఘాన్ని నిర్మించి బీసీ ఉద్యమం కొరకు ఆయన చేసిన కృషి మరువలేని ఆయన అన్నారు.



## గ్రామాలలో 163 బిఎన్ఎస్ఎస్ (కర్ఫ్యూ) అమలు

**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (17 డిసెంబర్ 2025):** తెలంగాణలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా సిపి సిద్దిపేట ఆర్డర్స్ ప్రకారం కొమురవెల్లి మండలంలోని అన్ని గ్రామాలలో 163 బిఎన్ఎస్ఎస్ (కర్ఫ్యూ) అమల్లో ఉన్నది. కావున ప్రజలు పోలింగ్ స్టేషన్ సమీపంలో గానీ, గ్రామంలో గానీ నలుగురు కంటే ఎక్కువ గుమి గూడరాదు. పోలింగ్ స్టేషన్ కు ఓటు వేయుటకు వెళ్ళు వారు గుర్తింపు కార్డు తప్ప మిగతా వస్తువులు తీసుకెళ్లరాదు, సెల్ ఫోన్ ఎవరూ కూడ తీసుకెళ్లరాదు. మద్యం, కల్లు నిల్వ ఉంచరాదు. తేదీ 15 డిసెంబర్ 2025 రోజు సాయంత్రం నుండి సభలు, సమావేశాలు, ప్రచారాలు, ర్యాలీలు, మైక్ ఉపయోగించుట నిషేధించడమైనది. కాబట్టి ప్రజలు ఎవరు కూడా గుంపులు గుంపులుగా తిరగరాదని తెలిరాజేశారు.



## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం కార్యక్రమం

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం** అనుముల మండలం పెద్దగూడెం స్టేజ్ (హాలియ) వాస్తవ్యులు మంచి మనసున్న పుణ్య దంపతులు. చందా. శ్రీనివాస్ రెడ్డి - విజయ గార్ల ముద్దుల కూతురు చిట్టితల్లి ప్రిస్కిల పుట్టిన రోజు సందర్భంగా అక్షర కిరణం మానసిక దివ్యా%శీ%గుల ఆశ్రమం. లోని పిల్లలకు అన్నదానం చేసినారు.ఈ కార్యక్రమంలో మిత్రులు నక్కల లింగారెడ్డి మన సాక్షి గొంతుక రిఫోర్టర్ మరియు మామిడి ఏడుకొండలు ఆర్ టి ఓ ఏజె%శీ%టు తదితరులు పాల్గొన్నారు. చిట్టితల్లి మీకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ. ప్రేమతో మీ మేదరి కిరణ్ కుమార్ సెల్: 9866760060. 9908473045

## పంచాయతీలకు నిధులు ఎవరి బిక్ష కాదు...



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 16 హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీలకు నిధులు ఎవరి బిక్ష కాదని అది రాజ్యాంగం వారికి ఇచ్చిన హక్కు అని మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఏ మంత్రి వారికి సంబంధించిన సొంత ఇల్లు అమ్మి కాంగ్రెస్ నేతలు పంచాయతీలకు నిధులు ఇవ్వడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను ప్రజాప్రతినిధులను చంపేస్తామని బరితెగించి బాహాటంగా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఖానాపూర్ షాద్ నగర్ నియోజకవర్గంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్ లు వార్డ్ మెంబర్ లను కేటీఆర్ తెలంగాణ భవన్ లో మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. పోలీసులకు జీతాలు రేవంత్ రెడ్డి సొమ్ము కాంగ్రెస్ సొమ్ముతో కాకుండా ప్రజల సొమ్ముతో ఇస్తున్నారని ఇది వారు గమనించాలని ఆయన స్పష్టం చేశారు. అదే ప్రజల ప్రాణాలను కాంగ్రెస్ గుండాలు తీస్తుంటే పోలీసులు చేతకాని వాళ్లలా చూస్తూ ఉండడం సరికాదని ఆయన మండిపడ్డారు. పోలీసులు ఇలాగే చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉంటే ప్రజలు తిరగబడే రోజు తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## రాజు శివాజీ రాజా భోంస్లే ఛత్రపతిని మర్యాదపూర్వకంగా కలిసిన శంకర్‌పల్లి ప్రముఖులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరు సంస్థానం ప్రస్తుత వారసత్వపు 14వ జనరేషన్ రాజు శివాజీ రాజా భోంస్లే ఛత్రపతిని శంకర్‌పల్లి ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాజును కలిసిన వారిలో ఓదెల అశోక్, సింగా నందకుమార్, మునిగాల వెంకటేష్, సరిత, ఓదెల లక్ష్మి, గుద్దేటి సునీత, సింగా రజిని, గుండా రేఖ, కలకొండ గీత, స్థానిక ఐసిఐసిఐ మేనేజర్ నవీన్ ఉన్నారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్



**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (17 డిసెంబర్ 2025):** 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు - 2025 ప్రక్రియలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం కొండపాక సమీకృత కార్యాలయ సముదాయం, కుకునూరుపల్లి మండల కేంద్రంలో కోలా అంజయ్య ఫంక్షన్ హాల్, కొమురవెల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చేర్యాల మండల కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, మద్దూరు మండలంలోని తాజ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం ను సిద్దిపేట జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహించే గ్రామాలలో స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చెయ్యాలని తెలిపారు. కొండపాక మండలం లో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్ర ఏర్పాట్లు చూస్తూ సంతృప్తి వ్యక్తం చేసి అధికారులను అభినందించారు. ఏర్పాట్లు చేసినట్లుగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ లో సామాగ్రి పంపిణీ రెవెన్యూ ఇతరత్ర మొత్తం సిబ్బందికి ఒక ప్రణాళిక ప్రకారం అర్ఓ, పిఓ, ఓపిఓ, పోలీస్, పంచాయతీ, బ్రేక్ ఫాస్ట్, లంచ్, డ్రింకింగ్ వాటర్ అందించాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ లో పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ ప్రతిదీ చెక్ చేసుకుని బ్యాలెట్ బాక్స్ లాక్ ఆన్ లాక్ చేయడం ఇతరత్ర ఎలాంటి సందేశాలు ఉన్నా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ లో మాస్టర్ ట్రైనర్ లను అడిగి పరిష్కరించుకోవాలి. మీకు అందజేయబడిన కరదీపికను మీ దగ్గరే ఉంచుకోవాలని తెలిపారు. సాయంత్రం పోలింగ్ స్టేషన్ కి చేరాక పోలింగ్ రూంలో లైటింగ్, ఫర్నిచర్ అన్ని సదుపాయాలు చెక్ చేసుకోవాలి. పోలింగ్ రోజు ఉదయం మాక్ పోల్ పూర్తి చేసుకుని 7 గంటలకు ఓటింగ్ ప్రక్రియ మొదలవ్వాలి. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం అందించాలని సిబ్బందికి తెలిపారు. కౌంటింగ్ సెంటర్ లో అన్ని సౌకర్యాలు కల్పించుకుని మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ మొదలు పెట్టాలని ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కించాలని, కౌంటింగ్ చేసేటప్పుడు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. కౌంటింగ్ చేసేటప్పుడు వీడియో గ్రఫీ చేయించుకోవాలని ఎంపిడిఓ లకు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తి కాగానే అబ్జర్వర్ అనుమతితో మాత్రమే పలితాలు విడుదల చెయ్యాలని తెలిపారు. మీకు అందజేయబడిన సామాగ్రిని అన్ని చెక్ చేసుకుని లంచ్ చేసి మీకు కేటాయించిన జోనల్ ఆఫీసర్, రూట్ ద్వారా పోలింగ్ స్టేషన్ కి వెళ్లాలని పోలింగ్ స్టేషన్ లో రాత్రి డిన్నర్, పోలింగ్ రోజు ఉదయం బ్రేక్ ఫాస్ట్, లంచ్ టీ ఇతరత్ర అన్ని సదుపాయాలు పంచాయతీ సెక్రటరీ లు కల్పిస్తారని తెలిపారు. ఓటర్లు ప్రశాంత వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుకుని పారదర్శకంగా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసుకుని ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్, కౌంటింగ్ సెంటర్ లో ఏజెంట్లు, పోలింగ్ సిబ్బందికి ఎవ్వరికీ కూడా అనుమతి లేదని తెలిపారు. ఓటర్ స్లిప్ లు గ్రామాల్లో 100 శాతం బిఎల్ఓ లు పంపిణీ చెయ్యాలని పోలింగ్ స్టేషన్ బయట బిఎల్ఓ ల కౌంటర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రంలో పంచాయతీ, రెవెన్యూ అధికారులు సమన్వయం తో ఏ ఒక్క సిబ్బందికి అసౌకర్యం కలిగించకుండా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట కలెక్టర్ తో పాటు ఆర్డీఓ చంద్రకళ, సదానందం, ఆయా మండల ఎంపీడీవోలు తాసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.



## సంకెపల్లిలో వార్డు సభ్యులుగా గెలిచిన అన్నా, చెల్లెలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోని సంకెపల్లి గ్రామానికి చెందిన తోకల గోవర్ధన్, తోకల సబిత అనే ఇద్దరు అన్నా చెల్లెలు 7, 8 వార్డు సభ్యులుగా పోటీ చేసి గెలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి ఇద్దరిని గెలిపించినందుకు గ్రామంలోని రెండు వార్డులలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. వార్డు ప్రజలతో కలిసి ఉంటూ ప్రతి సమస్యను తెలుసుకొని సమస్య లేని వార్డులుగా చూస్తామని, ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరిని గెలిపించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేశారు.

## బిజెపి బలపరిచిన సర్పంచ్ కీ ఘన సన్మానం



**మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్**ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అతిపెద్ద గ్రామపంచాయతీ మల్యాల మండల కేంద్రంలో ఘన విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సోదరి బొట్ల జయ-ప్రసాద్ ని కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి,ప్రవీణ్ ఈ కార్యక్రమంలో మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం, పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్, తాటిపాముల శ్రీహరి, దూస దేవరాజు,కొక్కుల సుధాకర్, కుర్ర శీను, గుండేడి ఆంజనేయులు, కటకం మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి.



**జగిత్యాల జిల్లా డిసెంబర్ 16 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**గొల్లపెల్లి మండల గ్రామ ప్రజలకు బుధవారం నిర్వహించబడే మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మండలంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరడమైనది.పోలింగ్ నిర్వహించబడే గ్రామాలలో 163 బి ఎన్ ఎస్ ఎస్ (మునుపటి 144 సి ఆర్ . పి.సి) చట్టం అమలులో ఉంటుందని తెలియజేయడమైనది. కావున అభ్యర్థులు గాని, ప్రజలు గాని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా శాంతియుతంగా వ్యవహరించాలని, పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఎవరైనా చట్ట విరుద్ధమైన లేదా సాంఘిక శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడి, పోలీస్ విధులకు లేదా ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించినట్లయితే, సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు

# ఘనంగా సన్మానించిన కొమ్మూరి





మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగరం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి, సర్పంచిగా ఎన్నికైన ఇజ్జగిరి రాములు ను జనగామ జిల్లా ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు, బండ నాగా రం గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మహమ్మద్ మసూద్ నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ మానేపల్లి మల్లయ్య, వార్డు సభ్యులు గాజే పద్మ, ఇజ్జగిరి బాల్ లక్ష్మి, మానేపల్లి జయమ్మ, శివరాత్రి నరేష్, మాజీ సర్పంచులు మానేపల్లి దేవయ్య, యాదగిరి, కాంగ్రెస్ నాయకులు చల్ల రమేష్ రెడ్డి, జంగిలి స్వామి, మాజీ ఉపసర్పంచ్ బత్తిని రాజలింగం, బత్తిని రాములు, ఇజ్జగిరి పరుశరాములు, నరేష్, కర్ణాకర్, బాల్ లింగం, గాజ వేణు, మానేపల్లి బలరాం,భిక్షపతి, దామెర సురేష్ ,భూమయ్య, కనకయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## శేరిగూడ గ్రామానికి నాడు భర్త ఇంద్రసేనారెడ్డి ఉప సర్పంచ్.. నేడు భార్య బొల్లారం నివేదిత సర్పంచ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండల పరిధిలోని శేరిగూడ గ్రామ సర్పంచిగా బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డి ఎన్నికయ్యారు. గతంలో తన భర్త ఇంద్రసేనారెడ్డి గ్రామ ఉప సర్పంచ్ గా సేవలందించినట్లు గుర్తు చేశారు. ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నా తనను మాత్రమే సర్పంచ్ గా 18 ఓట్ల మెజార్టీతో గెలిపించినందుకు గ్రామస్తులందరికీ ఆమె పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహాయం చేస్తామని నివేదిత వెల్లడించారు. గ్రామంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా వారికి అందుబాటులో ఉంటానని నూతన సర్పంచ్ చెప్పారు.



## చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ను సన్మానించిన గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు.

గోదావరిఖని సింగరేణి మైన్స్. మన సాక్షి గొంతుకగోదావరిఖని.సింగరేణి ఆర్జీ వన్ ఏరియా కు మొదటి సారిగా పర్యటనకు వచ్చిన సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి. బాలరాజు ను గుర్తింపు సంఘం ఏఐటియుసి డిపార్ట్మెంట్ కార్యదర్శి రెడ్డి వెంకట స్వామి పూలబోకె అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం అర్జీ వన్ ఎస్ అండ్ పి సి కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు తీసుకొని తొలిసారిగా అర్జీ వన్ ఏరియా పర్యటనకు వచ్చిన సందర్భంగా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాల్ రాజ్ భద్రతా సిబ్బంది పనితీరు, విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, సౌకర్యాలు తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ వీరారెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్ చంద శ్రీనివాస్, మహమ్మద్ అక్బర్ అలీ, జమెదార్ బి.తిరుపతి, ఆఫీస్ సూపరింటెండెంట్ భాస్కర్, సెక్యూరిటీ విభాగం ఇంటెలిజెన్స్ రాధాకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహించిన

### - మాజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి మహేందర్ రెడ్డి

రామగుండం పట్టణం మన సాక్షి గొంతుక పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీ-మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీ -మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా మా ఇంటిలో నీ కుటుంబ సభ్యులు ఇద్దరు కూడా అయ్యప్ప మాల వేసుకోవడం జరుగుతుందని అలాగే మహా పడి పూజా కార్యక్రమం అయ్యప్ప స్వాములను పిలిపించి భారీ ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించి భజనక చేసి స్వాములకు భక్తులకు గ్రామ ప్రజలకు అన్నదానం చేయడం జరుగుతుందని, అలాగే గ్రామంలోని మండలంలోని ప్రజలు, వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా బాగుండాలని ఆ అయ్యప్ప స్వామికి వేడుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి - మహేందర్ రెడ్డి, కుమారులు మట్ట శ్రావణ్ దంపతులు, అయ్యప్ప స్వాములు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### విలేఖరి ముసుగులో బెదిరింపులకు పాల్పడిన

# రిపోర్టర్ అరెస్ట్...

మన సాక్షి గొంతుక /తొర్రూర్ డిసెంబర్ 16. ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ ముసుగులో బాధితుల నుండి లక్ష రూపాయలు డబ్బులు వసూలు చేసిన విషయంలో తొర్రూర్ ఎస్సై జి. ఉపేందర్ ఈనెల 11వ తారీఖున కేసు నమోదు చేయగా %ూ% 1గా ఉన్న స్టూడియో యాంకర్ ను ఇదివరకే రిమాండ్ చేయగా పరారీలో ఉన్న తొర్రూరు విలేకరి అయిన రాజు అనే వ్యక్తిని ఉదయం అదుపులోకి తీసుకొని తొర్రూరు జె ఎఫ్ సి ఎం కోర్ట్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా నిందితునికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించడం జరిగింది. ఫ్లయింగ్ స్క్వాడ్ అదేవిధంగా విలేకరులమని చెప్పి బెదిరింపులకు పాల్పడి పలు నేరాలు చేసి పరారీలో ఉన్న నిందితులను కూడా త్వరలో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది, ఇట్టి కేసు విషయములో లోతైన విచారణ చేపడతామని ఎస్ఐ ఉపేందర్ తెలిపారు.

# ఆమె' ను గెలిపించుకున్నారు....



పెద్దపల్లి జిల్లా. పాలకుర్తి మండలం .కన్నాల గ్రామం. మన సాక్షి గొంతుకరాజకీయాలకు, ప్రలోభాలకు లొంగని గ్రామం... కన్నాల గ్రామ ప్రజలు భక్తులు మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ అనుచరులకు షాక్.. ఎదురుదెబ్బఆ గ్రామస్థులు రాజకీయాలకు, ప్రలోభాలకు లొంగలేదు. ఓ సామాన్య మహిళను గెలిపించుకున్నారు. ఇందులో విశేషం ఏమి ఉంటుందనే కదా మీ ప్రశ్న.. ఔను ఆలోచించి పరిశీలించి చూస్తే.. ఆశ్చర్యమే అంటారు. భావితర రాజకీయాలకు చక్కటి బాటను నిర్మించారు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామ పంచాయతీ ప్రజలు. ఇటీవల గ్రామ పంచాయతీకి జరిగిన రెండో విడత ఎన్నికల్లో ఆ గ్రామ మొదటి వార్డు సభ్యురాలిగా కాసర్ల రాజేశ్వరి (బుజ్జక్క) అసాధారణ విజయం సాధించారు. అది కూడా అధికార పార్టీ అభ్యర్థిపైన గెలవడం అంటే సామాన్య విషయం కాదు. ఎందుకంటే అదే వార్డు స్థానంకు కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర స్థాయి నాయకుడు తొగరి తిరుపతి తన కుమారుడు సాయి సుష్మిత్ తో పోటీ చేయించాడు. ప్రస్తుత కార్మిక మంత్రి, చెన్నూరు శాసన సభ్యులు గడ్డం వివేక్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణలకు ప్రధాన అనుచరుడిగా పేరున్న తొగరి తిరుపతి పాచికలు ఎక్కడా పారలేదు. మంత్రి వివేక్ కు ముఖ్య అనుచరుడిగా తన కుమారుడిని గెలిపిస్తే గ్రామ అభివృద్ధి జరుగుతుందని ప్రచారం చేసినప్పటికీ ఆ గ్రామస్థులు ఓ సామాన్య మహిళనే గెలిపించుకొని వారూ గెలిచారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడికి కోలుకోలేని పరాజయంను పరిచయం చేశారు. తమ గ్రామంకు కావల్సింది రాజకీయ నేతలు కాదనీ, ప్రజల మధ్య ప్రజలతో సత్సంబంధాలు పంచుకునే వ్యక్తులు కావాలని నిరూపించారు. అందుకేనేమో ఓ సాధారణ మహిళ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు.. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ . దుదిల్ల శీను బాబు ఆశీర్వాదంతో కాసర్ల రాజేశ్వరికి ఓటు వేసి గెలిపించుకున్నారు. ఇక్కడ గమనించాల్సింది మరోటి కూడా ఉంది. మంత్రి వివేక్ కు అనుచరుడిగా చెప్పుకుంటున్న సదరు రాష్ట్ర నాయకుడి సతీమణి లావణ్యను సైతం 10వ వార్డు స్థానంలో పోటీ చేయించగా, అక్కడా ఓటమి తప్పలేదు. ఆ వార్డులో సైతం సామాన్య అభ్యర్థికి పట్టం కట్టారు. గ్రామస్థుల విలక్షణమైన తీర్పుతో కన్నాల గ్రామం కొత్త తరం రాజకీయాలకు ఆదర్శంగా నిలిచిందనడంలో అతిశయోక్తి లేదు.



## అద్దంకి రవి ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా కోట రాంబాబు

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికి ఇటీవలే చేతికి గాయమై ఆపరేషన్ అవ్వగా వారిని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు పరామర్శించారు.వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. రాంబాబు వెంట ప్యాక్స్ చైర్మన్ కటికల సీతారాంరెడ్డి, ఎర్రగుంట రమేష్ తదితరులు ఉన్నారు.

### స్మశాన వాటిక శుభ్రం చేయించిన మున్సిపల్ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన

# ఎస్సీ కాలనీ పెద్దలు

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర ఎస్సీ కాలనీ కి చెందిన స్మశాన వాటిక పిచ్చి మొక్కలు కంపచెట్లతో అధ్వానంగా ఉండడాన్ని గమనించిన ఎస్సీ కాలనీ పెద్దలు శుభ్రం చేయించవలసిందిగా మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ కు వినతిని అందజేసిన సందర్భంలో వారు వెంటనే స్పందించి స్మశాన వాటికను శుభ్రం చేయించినందుకు ఎస్సీ కాలనీ పెద్దలు కమిషనర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. స్మశాన వాటికలో మరికొంచెం పని మిగిలి ఉండడంతో ఆ పనిని కూడా పూర్తి చేయించవలసిందిగా కమిషనర్ కు పెద్దలు విన్నవించగా సానుకూలంగా స్పందించిన కమిషనర్ పూర్తిగా శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఎంతోకాలంగా నిర్లక్ష్యానికి గురై అడిగిన వెంటనే స్మశాన వాటికను శుభ్రం చేయించిన మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ కు ఎస్సీ కాలనీ వాసులంతా కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.మనసున్న మంచి మనిషిగా కమిషనర్ను ప్రజలు కొనియాడారు.





## ఎమ్మెల్యేను కలిసిన తిరుమలగిరి ప్రజలు ఆశీర్వదించి గెలిపించిన పగడాల పున్నమ్మ - సైదులు



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో రెండో విడతగా జరిగినస్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తిరుమలగిరి సాగర్ మండలం తిరుమలగిరి గ్రామపంచాయతీ ఎన్నికల్లో తిరుమలగిరి గ్రామ ప్రజలు బలపరిచిన అభ్యర్థి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరుపేదల సహాయనిధి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తిరుమలగిరి గ్రామం వాస్తవ్యులు పగడాల పున్నమ్మ – సైదులు ప్రత్యర్థులపై అత్యధిక మెజారిటీ 534 ఓట్లతో తిరుమలగిరి గ్రామ ప్రజలు గెలిపించడం జరిగింది. స్వతంత్ర అభ్యర్థి పగడాల పున్నమ్మ సైదులు కత్తెర గుర్తుకు పడ్డ ఓట్లు 1213. బిఆర్ఎస్ అభ్యర్థి ఆవుల నాసర్ రెడ్డి ఉంగరం గుర్తుకి పడిన ఓట్లు 679కాంగ్రెస్ అభ్యర్థి షాగం పెద్దిరెడ్డి బ్యాడ్ గుర్తుకు పడిన ఓట్లు 498 వీరి పై గెలిచిన తర్వాత పగడాల పున్నమ్మ –సైదులు నాగార్జున సాగర్ లో ఎమ్మెల్యే నివాసంలో స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా తిరుమల సాగర్ లో గెలిచిన అభ్యర్థి పగడాల పున్నమ్మ – సైదులు కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నాటి లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులు ఎవరిగా ఉన్నా ప్రభుత్వం తరపున న్యాయం చేస్తాం డిప్యూటీ సీఎం

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్



మధిర,ఎర్రుపాలెం,బోనకల్ మండలాల్లో నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయితీ పాలకవర్గాల సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా,ప్రజాస్వామ్య పద్ధతిలో జరగగా కాంగ్రెస్ అభ్యర్థులు భారీ విజయాలు సాధించారని డిప్యూటీ సీఎం తెలిపారు.గెలిచిన సర్పంచులు ఎవరిగా ఉన్నా ప్రభుత్వం తరపున న్యాయం చేస్తామని,అన్ని గ్రామాలను సమానంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇళ్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ,ఉచిత విద్యుత్,చీరల పంపిణీ, వడ్డీలేని రుణాలు,రైతు భరోసా వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని తెలిపారు.విజన్ డాక్యుమెంట్ 2047 ద్వారా తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే దిశగా స్పష్టమైన ప్రణాళికలు రూపొందించామని, విడుదలైన వెంటనే రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ఇందుకు నిదర్శనమని అన్నారు.సర్పంచులు రాజకీయ భేదాలకు అతీతంగా పనిచేస్తూ విద్య,వైద్యం, గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పిలుపునిస్తూ,సమ సమాజ నిర్మాణమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం గారు స్పష్టం చేశారు.



## మంగళవారం ఉదయంఅగ్ని ప్రమాదంతో ఇల్లు కోల్పోయిన

గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక గోదావరిఖని కార్పొరేషన్.పట్టెం రాజేష్ సుజాత గార్ల కుటుంబాన్ని పరామర్శించి పరిస్థితిని దగ్గరుండి పరిశీలించారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి,“ఈ కష్ట సమయంలో మీకు నేను అండగా ఉంటాను, ఎలాంటి భయపడాల్సిన అవసరం లేదు” అని భరోసా కల్పించారు.అలాగే తక్షణ సహాయం కింద ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది, ప్రభుత్వ పరంగా రావాల్సిన అన్ని సహాయాలు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ మంగళవారం వారికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి మానవత్వంతో స్పందించి అండగా నిలిచిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చర్యలను స్థానికులు, ప్రజాప్రతినిధులు ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

## దొంతాన్ పల్లి గ్రామ సర్పంచ్ గా అబ్దుల్ అజీజ్ మహమ్మద్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండలంలోని దొంతాన్ పల్లి గ్రామ సర్పంచ్ గా అబ్దుల్ అజీజ్ మహమ్మద్ విజేతగా గెలిచారు. సర్పంచ్ ఎన్నికలలో ప్రత్యర్థి అభ్యర్థి పై 34 ఓట్ల మెజార్టీతో విజయ డంకా మోగించారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో సర్పంచ్ గా అవకాశం ఇచ్చినందుకు, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధికి ప్రజలతో కలిసి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో మిగిలి ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని చెప్పారు. ప్రతి ఒక్కరికి గ్రామంలో అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని తెలియజేశారు.

## జిల్లాలో 3వ విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



మన సాక్షి గొంతుక న్యూస్మంచిర్యాల జిల్లా : మంచిరియల్ జిల్లా లోని సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న 3వ విడత ఎన్నికల కొరకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి, రెండు విడతల ఎన్నికలను అధికారుల సమన్వయంతో జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని, ఈ క్రమంలో 3వ విడత ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ నెల 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఫలితాల వెల్లడి అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. 3వ విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని చెన్నూర్, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయని తెలిపారు. ఇందులో 102 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 390 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలు ఏకగ్రీవం కాగా 98 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. 868 వార్డు సభ్యుల స్థానాలకు గాను 1 వేయి 905 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలలో నామినేషన్లు రాకపోవడం / సరైన నామినేషన్లు సమర్పించకపోవడం మినహాయించి 153 స్థానాలు ఏకగ్రీవం కాగా 711 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఈ ఎన్నికలలో 52 వేల 810 మంది పురుషులు, 54 వేల 75 మంది మహిళలు, 4 మంది ఇతరులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా, నిస్పక్షపాతంగా వినియోగించుకోవాలని తెలిపారు



## పలు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక.గోదావరిఖని: రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మంగళవారం పలు ప్రాంతాల్లో పర్యటించారు.గోదావరి వద్ద సమ్మక్కసారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజల విశ్వాసాలకు, సంప్రదాయాలకు అనుగుణంగా నాణ్యమైన నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు.అనంతరం గోదావరి వద్ద వాటికనుస్మశాన వాటికను సందర్శించారు. అక్కడి సౌకర్యాలు, నిర్వహణ అంశాలను పరిశీలించి అవసరమైన అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు.అంతకు ముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం కేటాయించిన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లకు ఘనంగా సన్మానం...



మన సాక్షి గొంతుక / తొర్రూర్ డిసెంబర్ 16.తొర్రురు, పెద్ద వంగర మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన నూతన సర్పంచులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ..ఎమ్మెల్యే ఎన్నికలలో తొర్రూర్ మండలంలో 61 శాతం ఓట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలలో 38 శాతానికి పడిపోవడానికి కారణం వారి యొక్క నియంత పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు.అధికారాన్ని పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఆగడాలను ప్రజలు ధైర్యంగా ఎదుర్కొని తగిన బుద్ధి చెప్పారు,డబ్బు సంచులతో ప్రలోభపెట్టాలని చూసినా, బెదిరింపులకు పాల్పడినా ప్రజలు మాత్రం గులాబీ జెండా వైపే నిలిచారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని ఈ ఫలితాలు స్పష్టం చేశాయి, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి, పిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డికి పాలకుర్తి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, హనుమాన్ల ప్రదీప్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్, నూతనంగా ఎన్నికైన సర్పంచులు ముద్దం సునీత వీరారెడ్డి, బందు శ్రీనివాస్, ఈనెపల్లి భద్రమ్మ, సంకేపల్లి స్వాతి, చెంచర్ల స్వాతి, రాగి సంగీత,తదితరులు పాల్గొన్నారు.



## పిల్లిగుండ్ల గ్రామ సర్పంచ్ గా 82 ఓట్ల మెజార్టీతో గెలిచిన జంగంపేట స్వాతి కాంత్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండలంలోని పిల్లిగుండ్ల గ్రామ సర్పంచ్ గా జంగంపేట స్వాతి కాంత్ రెడ్డి ఘన విజయం సాధించారు. సర్పంచ్ ఎన్నికలలో ప్రత్యర్థి అభ్యర్థిపై 82 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా స్వాతి కాంత్ రెడ్డి మాట్లాడుతూ తనను సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అందరితో కలిసి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామంలోని ప్రతి ఇంటికి వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని సుందరంగా తీర్చి దిద్దడమే తమ ప్రధాన ధ్యేయమని తెలియజేశారు.

మన సాక్షి
గొంతుక
బుధవారం17డిసెంబర్2025

# తిరుమలగిరి గ్రామపంచాయతీ ఎన్నికలో సర్పంచ్ గా విజయం సాధించిన పున్నమ్మ బి సైదులు

### శాసనసభ్యుల్ని మర్యాదగా పూర్వకంగా కలిసిన సైదులు -పున్నమ్మ దంపతులు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలం** తెలంగాణ రాష్ట్రంలో జరిగినటువంటి రెండో విడత పంచాయతీ ఎన్నికలలో భాగంగా తిరుమలగిరి సాగర్ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన పగడాల పున్నమ్మ -సైదులు నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు జై వీర్ ని కలిసి ఆశీర్వాదం తీసుకోవటం జరిగిందిప్రజా సేవకుడు పగడాలని సర్పంచ్ గా పట్టం కట్టిన తిరుమలగిరి ప్రజలు కు ఎల్లవేళలా రుణపడి ఉంటాను నేను కూడా సామాన్య రైతు కుటుంబంలో పుట్టాను గనుక నా ప్రయాణం ఎప్పుడూ సామాన్యులతోనే%ొా% పేద ప్రజలతోనే సాగింది.వారి ఆశలుఅభిలాషలు నెరవేర్చడం, వారి సమస్యలు వినడం, పరిష్కార దిశగా పని చేయడం నా బాధ్యతగా భావిస్తాను. నేను చేసిన సేవలను గుర్తించి నాకు ఓటు రూపంలో గెలుపును ఇచ్చిన తిరుమలగిరి ప్రజలకు నేను ఎల్లపుడు రుణపడి ఉంటానని మన గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా ఆదర్శ గ్రామ పంచాయతీగా పేరు తీసుకారావటానికి ప్రయత్నిస్తానని స్థానిక శాసనసభ్యులు కి మాట ఇస్తున్నాను చెప్పి పూలమాల వేసి సన్మానించడం జరిగింది.రాజ్యంగాన్ని గౌరవించి, నిజాయితీ గల నాయకుడిని గెలిపించిన నా తిరుమలగిరి గ్రామం ప్రజలకు ఒక్కరూపాయి కూడా పంచకుండా త్రిముఖ పోటీలో ఉన్న బలమైన అభ్యర్థులను ఓడించి గ్రామ ప్రజల సహకారంతో ఇండిపెండెంట్ గా పోటీ చేసిన సర్పంచ్ గా 530 పై చిలుకు ఓట్లతో గెలిచిన ప్రజా సేవకుడు సైదన్న-పున్నమ్మ నాలక్ష్యం గ్రామ అభివృద్ధి, పనిలో నిజాయితీ, ఎల్లప్పుడు గ్రామంలో ఉన్న అందరికి అందుబాటులో ఉంటే రూపాయి కూడా ఓటుకి తీసుకోకుండా గెలిపిస్తారు అనుటకు నిజమైన నిదర్శనం తిరుమలగిరి ప్రజలు డబ్బుకు మద్యం సీసాలకు అమ్ముడుపోరు అనేందుకు ఇదే మంచి ఉదాహరణ... అని చెప్పడంలో తప్పులేదు తిరుమలగిరి ప్రజలు పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప గెలిస్తే విజయం ఓడిపోతే అనుభవం వస్తది అనిప్రతి ఓటర్ మహా శ్రేయోభిలాషిలకి ప్రత్యేక ధన్యవాదములు. తెలియపరుస్తూ ఎన్నికల సందర్భంగా మీరు అందించిన అమూల్యమైన సహకారం, ప్రోత్సాహానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. రాబోయే కాలంలో కూడా ఎప్పటిలాగే మీ సంపూర్ణ మద్దతు, ఆశీర్వాదాలు అందించాలని నా విజ్ఞప్తి. తిరుమలగిరి ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన ప్రతి గడపకు వచ్చి మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ ఆపదను తీరుస్తా. మన గ్రామ అభివృద్ధి కోసం మన శాసనసభ్యులు జై వీర్ యొక్క సాకారం ఎప్పుడూ ఉంటుంది. అని ఆశిస్తున్నాను నా జీవితం ప్రజా సేవకు అంకితం నేను తిరుమలగిరి ప్రజలకు జీతం చేయడానికి సిద్ధంగా ఉన్న నేను వేసే ప్రతి అడుగు గ్రామ అభివృధి కోసమే అని అన్నాడు ఈ శుభసందర్భంలో నూతనంగా ఎన్నికైన పగడాల సైదన్న-పున్నమ్మ ను పెద్దలు జానారెడ్డి నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి స్థానిక ఎం.ఎల్.ఎ యంగ్ యాండ్ డైనమిక్ లీడర్ జై వీర్ పెద్దలు కర్నాటి లింగారెడ్డి అభినందిస్తూ ఆశీర్వదించడం జరిగింది.సర్పంచ్ కి తిరుమలగిరి ప్రజలు హారతులు ఇస్తూ అభిమానులు ర్యాలీ తీస్తూ ఆశీర్వాదించారు తిరుమలగిరి గ్రామ సమగ్ర అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం వారి నాయకత్వం విజయవంతంగా సాగాలని మనస్ఫూర్తిగా గ్రామ ప్రజలు కోరుకున్నారు.

# మామిడి రైతులకు దిగుబడి పెరగాలంటే పిచికారి ఎరువులను పద్ధతిగా పాటించాలి



**జగిత్యాల జిల్లా డిసెంబర్ 16 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**గొల్లపెల్లి మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలోని మామిడితోటలను జిల్లా ఉద్యాన అధికారి శ్రీ గడ్డం శ్యామ్ ప్రసాద్ సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా మామిడి పూత దశలో తీసుకోవాలిన జాగ్రత్తల గురించి వివరించి తెలిపారుమామిడి పూతకు ముందు తగినయాజమాన్య పద్ధతులు పాటించినట్లు అయితే పూత, కాత సమయం లో చీడ పీడల ఉధృతి తక్కువగా ఉండి మంచి దిగుమతి పొందవచ్చుగత 3 సంవత్సరాల నుండి జగిత్యాల జిల్లాలో మామిడి తోటలలో పూత పిందె దశలో తేనె మంచు పురుగు, తామర పురుగులు ఆశించి విపరితమైన నష్టాన్ని కలిగిస్తున్నాయి. కావున రైతులు ముందు జాగ్రత్తగా పైనా తెలిపిన పురుగు మందులు సూక్ష్మ పోషక మందులు ప్రస్తుతం పిచికారి చేసుకున్నట్లయితే ఆశించిన ఫలితాన్ని పొందవచ్చని జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ తెలిపినారుమరిన్ని వివరాలకు సంబందిత ఉద్యాన అదికారులను సంప్రదించి సరైన సమయంలో యాజమాన్య పద్ధతులు పాటించడం వలన అనగా పూత కంటే ముందు, పూత దశలో పిందె దశలో కాయ దశలో కోత సమయంలో సరైన పద్ధతులు అనగా పిచికారి ఎరువులు వేయడం వంటి పద్ధతులు పాటించినట్లు అయితే మామిడి తోటలలో అదిక దిగుబడి సాధించవచ్చు అని జిల్లా ఉద్యాన అధికారి తెలిపినారుఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి యం.అర్చన ఉద్యాన విస్తీరణ అధికారులు వంశీకృష్ణ, అన్వేష్ గ్రామ మామిడి రైతులు పాల్గొన్నారు

# విజయదీరుడు మన పగడాల పున్నమ్మ - సైదన్న



**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం**తిరుమలగిరి సాగర్ మండలం తిరుమలగిరి గ్రామపంచాయతీలో అత్యధిక మెజార్టీతో 534 ఓట్లతో సర్పంచిగా గెలిచిన తమ గ్రామ ప్రజల తో కలిసి గెలిచిన సందర్భంగా విజయోత్సవం ఆనందముతో ప్రజలందరి సమక్షంలో కేక్ కటింగ్ చేసి తమను ఆదరించి ఆశీర్వదించి గెలిపించినందుకు తిరుమలగిరి గ్రామపంచాయతీ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన సర్పంచ్ పగడాల పున్నమ్మ - సైదన్న